ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 30.05.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కర్ణాటక కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. విధాన సౌధలో ఈ సాయంత్రం జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు శివకుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

2. భారత సాయుధ దళాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయని, అవసరమైతే 'ఆపరేషన్ సింధూర్ 2.0'కు సిద్ధంగా ఉన్నాయని భారత సైన్యాల ప్రధాన అధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు.

3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

4. సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ సెమీఫైనల్స్ లో భారత జంట ధ్రువ్ కపిల, తనీషా క్రాస్టో - జపాన్‌కు చెందిన సయాక హోబారా - యుయిచి షిమోగామి చేతిలో ఓటమి పాలైంది.

**VP-KERALAM VISIT**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ కేరళ రాష్ట్రంలో రేపు పర్యటించనున్నారు. కొట్టాయంలో ప్రసిద్ధ మలయాళ దినపత్రిక 'దీపిక' 140వ వ్యవస్థాపక వార్షికోత్సవ వేడుకలను ఉపరాష్ట్రపతి ప్రారంభించనున్నారు. అనంతరం కన్నూరులో రాజ్యసభ ఎంపీ సి. సదానందన్ మాస్టర్

ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో  పాల్గొంటారు. ఉప రాష్ట్రపతి పర్యటనను పురస్కరించుకుని కేరళ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసింది.

**NSD**

**CEC-CONFERENCE**

దేశంలో ఎన్నికలు రాజ్యాంగం, ఎన్నికల చట్టాలు, ఎన్నికల కమిషన్ జారీ చేసిన పారదర్శక మార్గదర్శకాలకు అనుగుణంగానే ఖచ్చితంగా నిర్వహించబడుతున్నాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. న్యూఢిల్లీలోని 'ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్' లో జరిగిన 2వ నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ కౌన్సెల్స్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో పారదర్శకత, జవాబుదారీతనం, స్వేచ్ఛాయుతమైన పోలింగ్‌ను నిర్ధారించడానికి సుమారు 1.8 కోట్ల మంది సిబ్బందిని మోహరించినట్లు సీఈసీ స్పష్టం చేశారు.

**Byte ... జ్ఞానేష్ కుమార్**

లోక్‌సభ ఎన్నికల సమయంలో పారదర్శకత, జవాబుదారీతనం, స్వేచ్ఛాయుతమైన పోలింగ్‌ను నిర్ధారించడానికి సుమారు 1.8 కోట్ల మంది సిబ్బందిని మోహరించినట్లు సీఈసీ ఓటర్ల జాబితా నిర్వహణ, ప్రత్యేక తీవ్ర సవరణ  పోలింగ్, లెక్కింపు విధానాలపై ప్రజెంటేషన్లతో ఈ కాన్ఫరెన్స్ ప్రారంభమైంది.

**NSD**

**CHOUHAN - KHET BACHAO ABHIYAN MEET**

న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన ఒక ఉన్నత స్థాయి సమావేశంలో 'ఖేత్ బచావో అభియాన్' సన్నాహాలపై కేంద్ర వ్యవసాయం శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ అభియాన్‌ను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా పొలాలు, రైతులు, గ్రామాలను అనుసంధానించేలా ఒక సమగ్ర జాతీయ ప్రచారంగా మార్చాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో భాగంగా రసాయన ఎరువులను సమతుల్యంగా, విచక్షణారహితంగా ఉపయోగించడంపై ప్రధానంగా దృష్టి పెడతారు. అలాగే వాతావరణ

మార్పులు, సవాళ్లను తట్టుకునేలా రైతులకు సకాలంలో అవసరమైన తగిన సూచనలు, సలహాలను అందిస్తారు.

**NSD**

**PUNE-OPERATION SINDOOR**

భారత సాయుధ దళాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయని, అవసరమైతే 'ఆపరేషన్ సింధూర్ 2.0'కు సిద్ధంగా ఉన్నాయని భారత సైన్యాల ప్రధాన అధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. పుణె ఎన్డీయే 150వ కోర్సు ప్యాసింగ్ అవుట్ పరేడ్‌లో ఆయన మాట్లాడుతూ... ఆపరేషన్ సింధూర్ దేశ దృఢ సంకల్పాన్ని, సాయుధ దళాల సమన్వయాన్ని నిరూపించిందని చెప్పారు. మారుతున్న భద్రతా వాతావరణంలో సైనిక నైపుణ్యాలు లింగభేదం లేనివని పేర్కొంటూ మహిళా కేడెట్లను కొనియాడారు. ఈ కోర్సులో మొత్తం 353 మంది కేడెట్లు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకోగా, వారిలో 236 మందికి జేఎన్యూ డిగ్రీలు ప్రదానం చేసింది. ఇందులో 21 మంది విదేశీ కేడెట్లు కూడా ఉన్నారు.

బైట్ ... జనరల్ ఉపేంద్ర ద్వివేది

**NSD**

**VAISHNAW-NOIDA**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో కీలకమైన లిథియం బ్యాటరీలు, శాశ్వత అయస్కాంతాలను భారతదేశంలోనే తయారు చేయాలని, ఈ సాంకేతికతను స్వదేశీయులే అభివృద్ధి చేయాలన్నదే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆకాంక్ష అని ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈరోజు గ్రేటర్ నోయిడాలోని సూరజ్‌పూర్‌లో ఉన్న 'లోహుమ్' పరిశ్రమను ఆయన సందర్శించారు. స్థిరమైన ఖనిజాలు, అధునాతన పదార్థాలను ఉత్పత్తి చేస్తున్న ఈ స్టార్టప్ కంపెనీ, ప్రధానమంత్రి లక్ష్యానికి అనుగుణంగా క్లిష్టమైన సాంకేతికతను విజయవంతంగా అభివృద్ధి చేసిందని మంత్రి అశ్విని వైష్ణవ్ అభినందించారు.

బైట్ ... అశ్విని వైష్ణవ్

**NSD**

**MYANMAR PRESIDENT-DELHI**

మయన్మార్ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ హ్లైంగ్ ఐదు రోజుల పర్యటన నిమిత్తం ఈ సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు. కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం పలికారు. అంతకుముందు రోజు, మయన్మార్ అధ్యక్షుడు బీహార్‌లోని గయను సందర్శించి, మహాబోధి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు పలువురు క్యాబినెట్ మంత్రులు, ఉన్నతాధికారులు, వ్యాపార ప్రముఖులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కూడా వచ్చింది. యు మిన్ ఆంగ్ హ్లైంగ్ భారత్ ను సందర్శించడం ఇదే మొదటిసారి. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక బంధాలను మరింత బలోపేతం చేయడంపై సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చలు జరుపుతారు. అలాగే ఒక బిజినెస్ ఫోరమ్‌లో కూడా పాల్గొంటారు. మయన్మార్ అధ్యక్షుడు వ్యాపార, పారిశ్రామిక ప్రముఖులతో మాట్లాడడానికి, క్షేత్రస్థాయి సందర్శనల కోసం మంగళవారం ముంబైకి వెళతారు.

**NSD**

**JOSHI- CCPA**

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష 2023 ఫలితాలకు సంబంధించి తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇచ్చినందుకు ఒక ప్రైవేట్ కోచింగ్ సెంటర్‌పై సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ 7 లక్షల రూపాయల జరిమానా విధించింది. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈరోజు ఈ విషయాన్ని వెల్లడించారు. వినియోగదారుల రక్షణ చట్టం-2019 ప్రకారం అథారిటీ ఈ ఉత్తర్వులను జారీ చేసిందని చెప్పారు. ఈ చర్య వినియోగదారుల సమాచారాన్ని పొందే హక్కును మరింత బలపరుస్తుందని మంత్రి ఒక సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. కోచింగ్ రంగంలో పారదర్శకత, జవాబుదారీతనం ఇవ్వడంలో ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటానికి, వారు సరైన నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించడానికి అథారిటీ నిరంతరం కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే కోచింగ్ సంస్థలకు సీసీపా, ఇప్పటివరకు 60 కి పైగా నోటీసులు జారీ చేసిందని, కోటి 46 లక్షల రూపాయలకు పైగా జరిమానాలు విధించిందని ప్రహ్లాద్ జోషి వెల్లడించారు.

NSD

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 134 సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

NSD

**EVE SINGAPORE OPEN BADMINTON**

సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ సెమీఫైనల్స్ లో భారత జంట ధ్రువ్ కపిల, తనీషా క్రాస్టో - జపాన్‌కు చెందిన సయాక హోబారా - యుయిచి షిమోగామి చేతిలో ఓటమి పాలైంది. ఈరోజు జరిగిన హోరాహోరీ సెమీఫైనల్స్ లో భారత జంట జపాన్‌కు చెందిన సయాక హోబారా - యుయిచి షిమోగామి చేతిలో ఓటమి పాలైంది. ఇదిలా ఉండగా, పురుషుల డబుల్స్ విభాగంలో భారత స్టార్ ద్వయం సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి సెమీఫైనల్ మ్యాచ్‌లో తలపడుతున్నారు. దక్షిణ కొరియాకు చెందిన బలమైన జోడి సియో స్యుంగ్ జే, కిమ్ వోన్-హో లతో భారత ఆటగాళ్లు తలపడుతున్నారు.

NSD

**EVE. KARNATAKA-LEGISLATURE PARTY MEETING**

కర్ణాటక కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. ఈ సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు శివకుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శాసనసభ్యులు తనను తమ నాయకుడిగా, తదుపరి ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నట్లు డి.కె. శివకుమార్ కార్యాలయం విడుదల చేసిన పత్రికా ప్రకటన ధృవీకరించింది. శివకుమార్‌ను నాయకుడిగా ఎన్నుకునే తీర్మానాన్ని

ఆమోదించిన అనంతరం, ఈ విషయాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సమావేశంలో కాంగ్రెస్ శాసనసభ్యులందరికీ అధికారికంగా ప్రకటించారు.

**NSD**

**PM SETU - ITI ANDHRA**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నైపుణ్యాభివృద్ధి రంగంలో సరికొత్త మైలురాయిని అందుకుంది. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పీఎం-సేతు' పథకం కింద పరిశ్రమల భాగస్వామ్యాన్ని అమలు చేసిన మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. విశాఖపట్నం ఐటీఐ క్లస్టర్ కోసం ప్రముఖ ప్రైవేట్ సంస్థ 'ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా' పెట్టుబడి ప్రణాళికకు, నేషనల్ స్టీరింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద దేశంలోనే ఆమోదం పొందిన మొట్టమొదటి వ్యూహాత్మక ప్రణాళిక ఇదే కావడం విశేషం. న్యూఢిల్లీలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహించిన 3వ జాతీయ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పారిశ్రామిక శిక్షణ సంస్థలను పరిశ్రమల ద్వారా నిర్వహించబడే, ఫలితాల ఆధారిత సంస్థలుగా మార్చడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని మంత్రిత్వ శాఖ పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం 60 వేల కోట్ల రూపాయల భారీ వ్యయంతో, పరిశ్రమల నేతృత్వంలోని 'హబ్-అండ్-స్పోక్' మోడల్ ద్వారా దేశ వ్యాప్తంగా వెయ్యి ప్రభుత్వ ఐటీఐలను ఆధునీకరించే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది.

**NSD**

**PARAS EP-I 30.05.2026**

**CHOUHAN - KHET BACHAO ABHIYAN MEET**

Union Minister for Agriculture and Farmers Welfare Shivraj Singh Chouhan today said the Khet Bachao Abhiyan should be made a comprehensive national campaign connecting farms, farmers and villages. The Minister said this while charing a high level meeting regarding the preparations of the Khet Bachao Abhiyan in New Delhi. During the meeting, he said that the focus of the campaign will be on balanced and judicious use of fertilisers, timely advice to famers in the view of weather related challenges, active participation at panchayat level and delivering the benefits of the schemes directly to the villages.

**<><>ANUPAM/SAMARTH/1706 HRS**

**PARAS EP-I 30.05.2026**

**MYANMAR PRESIDENT-DELHI**